# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేదీ.14-12-2018.**

## పోలీస్ సబ్-ఇన్‌స్పెక్టర్ల నియామకానికి 16వ తేది ప్రిలిమనరీ వ్రాత పరీక్ష

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ సబ్-ఇన్‌స్పెక్టర్ల నియామకాలు చేపట్టడం జరిగింది. ఈ నేపథ్యంలో విజయవాడ పోలీస్ కమీషనరేట్‌కు సంబంధించి ది.16-12-2018 వతేది ఉదయం 10 నుండి 1 గంట వరకు మరియు మధ్యాహ్నం 2.30 నుండి 5.30 గంటల వరకు సివిల్ సబ్-ఇన్‌స్పెక్టర్లు, రిజర్వు సబ్-ఇన్‌స్పెక్టర్లు, ప్రత్యేక సబ్-ఇన్‌స్పెక్టర్లు, ఎస్.పి.ఎఫ్. సబ్-ఇన్‌స్పెక్టర్లు, స్టేషన్ ఫైర్ అధికారులు, డిప్యూటీ జైలర్స్ మరియు మహిళా సివిల్ సబ్-ఇన్‌స్పెక్టర్ల నియామకానికి సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధి-1 కేంద్రంలో, సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధి-3 కేంద్రాలలో, కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధి-1 కేంద్రంలో, మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధి-12 కేంద్రాలలో, పటమట పోలీస్‌స్టేషన్ పరిధి-7 కేంద్రంలో, మరియు పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధి-11 కేంద్రాలలో మొత్తం-35 కేంద్రాల్లో ప్రిలిమనరీ వ్రాత పరీక్షలు జరుగనున్నాయి. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవడంతో పాటు పరిక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడం జరుగుతుందని, విజయవాడ రైల్వేస్టేషన్ మరియు బస్టాండు వద్ద అభ్యర్థుల సౌకర్యార్థం హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయడమైనదని విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు తెలియజేయడమైనది.

***అభ్యర్థులు పాటించాల్సిన నిబంధనలు :***

- ✯ అభ్యర్థులు బయో మెట్రిక్ విధానానికి వీలుగా పరీక్షా సమయానికి గంట ముందుగా నిర్దేశించిన పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి.
- ✯ అభ్యర్థుల హాల్‌టికెట్‌లు తప్పనిసరిగా తమ వెంట తీసుకురావాలి. లేని పక్షంలో పరీక్షకు అనుమతించబడరు.
- ✯ సెల్‌ఫోన్‌లు, కాలిక్యులేటర్‌లు, పేజర్‌లు, ఎలక్ట్రానిక్ వాచ్‌లు మరియు ఏ విధమైన 'కంప్యూటింగ్ డివైసెస్'లు పరీక్ష హాలు లోనికి అనుమతించబడవు.
- ✯ ఓ.ఎం.ఆర్. షీట్‌లో తెలియజేసిన ప్రశ్నలకు పెన్సిల్‌తో మార్క్ చేయాలి. (తప్పుగా మార్క్ చేసిన జవాబులకు నెగెటివ్ మార్కులు ఇవ్వబడతాయి)
- ✯ పరీక్ష పూర్తయిన తరువాత అభ్యర్థులు విధిగా తమ ఆన్సర్ షీట్‌లను ఇన్విజిలేటర్లకు అందజేయాలి.
- ✯ ఇతర అభ్యర్థుల నుండి జవాబులు పొందే ప్రయత్నం మరియు జవాబులు తెలియజేసే ప్రయత్నం చేయరాదు అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.
- ✯ పరీక్ష పూర్తయ్యేంత వరకు అభ్యర్థులను పరీక్ష హాలు విడిచి బయటకు వెళ్లడానికి అనుమతించరు.
- ✯ నిర్ధేశించిన పెన్సిల్, పెన్, ఎరేజర్ మరియు షార్ప్‌నర్‌లను అభ్యర్థులు వెంట తెచ్చుకోవాలి.

**పరీక్షా కేంద్రాల వద్ద 144వ సెక్షన్ :** పరీక్షల నిర్వహణ సందర్భంగా ఎటువంటి అవకతవకలు మరియు అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పరీక్షల నిర్వహణ ప్రశాంతంగా జరిగేందుకు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా పరీక్షలు జరుగబోవు పరిక్షా కేంద్రాల వద్ద 144వ సెక్షన్ విధించడం జరిగింది. "144వ సెక్షన్" అమలులో ఉన్న సమయంలో పరీక్షా కేంద్రానికి 250 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకుమించి ఎక్కువ మంది జనం గుమిగూడరాదు, కర్రలు మరియు రాళ్ళు వంటి వాటిని పట్టుకుని తిరగరాదు. అలాగే పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఇంటర్‌నెట్ సెంటర్లు మరియు జిరాక్స్ తదితర షాపులు తెరువరాదని తెలియజేస్తున్నాము.

-- xx --